# స్ప్లిట్

**A అడల్ట్స్ ఓన్లీ!**

**వై. సావిత్రి**

ఇవాళ కాత్యాయ కెంతో సంతోషంగా వుంది. ఇరవై రోజుల తరువాత శ్రీక ంత్ వస్తున్నాడు. ఈ ఇరవై రోజులూ ఎంత బెంగగా గడిచా యో!

భార్యాభర్తలు ఎంత క సిమెలిసివున్నా తాత్కా లికమైన ఎడబాటు తరు ాత ఈ కలయిక ఏదో అనూహ్యమైన ఆనందాన్ని యిస్తుంది.. అనుకుంది కాత్యాయని. అందుకే శ్రీ ాంత్‌కి నచ్చే చీర కట్టు కుంది. అతనువచ్చి దే ి విసుక్కోకుండా అన్నీ అమర్చింది అందుబాటు ి.

బెడ్ రూం. మరీ మరీ ి ్ఫంది. శ్రీకాంత్ టూర్‌కి వె తాడు. కానీ మరీ ఇన్నాళ్ళు ఎ ్పుడూ వెళ్ళలేదు. అందుక ఈ ఎడబాటు కాలం సుదీర్ఘం ా అనిపించింది.

సాయంత్రం నాలుగ్గంటలకి శ్రీ ాంత్ వచ్చేసాడు. రావడంతోనే గుమ్మం ప్రక్కగా నిలబడ్డ తనని చూసాడు. అతని నవ్వులో సంకే ు వెతుక్కుందా మని అనుకొన్న కాత్యాయని ఆశ ని ి యింది. అతడు తిన్నగా తన గదిలోకి వెళ్ళిపోయాడ

కాఫీ తీసుకువెళ్ళిన కాత్యాయ ్ పలకరించనూ లేదు.. ప్రయాణపు బడలిక కా ు అనుకుంది. రాత్రి అతడు భోజనం చెయ్యలేదు బ్రెడ్ పాలు తీసు కుని మళ్ళీ గదిలోకి వెళ్ళిపోయా . రాత్రి గదిలోకి వెళ్ళి పలకరించబోయిన కాత్యాయ ి చూసి మొహం చిట్లించుకున్నాడు.

''ఏం కావాలి? ఎందుకొచ్చా ?'' ఆమె సిగ్గుతో చితికిపోయింది. తల కొట్టేసినట్లయి దామెకు.

కాత్యాయని ఆలోచ ల్ని కట్టి పెనపోదామని ప్రయ్న ంచింది. కానీ పడుకోలేకపోయి ి. జరిగిన సంభాషణలన్నీ చెవుల్లో గిగురు మంటు న్నాయి మనసులోని ఆ ేదన ఆపలేక పోయింది కాత్యాయ ి కళ్ళని రోకి నడిచిం

చాలా రోజుల తరువాత వచ్చిన భర్త ను ి భార్య ఆత్మీయతను ఆశించదా-?

''వెళ్లు..నా మూడ్ బాగాలేద హెల్త్‌కూడా బాగాలేదు'' కాత ్యయని గిరుక్కున వెనక్కు తిరిగి వచ్చింది. ప్రక్కగదిలోకి వెళ్ళి వెక్కి వెక్కి ఏ ్చింది. ఎప్పుడూ ఏదో నిస్పృహ..నిరాశ... ుదుకో రానురాను పలకరింపూ. ప్రేమా కరువవుతున్నాయి. ఇంతేనా జీవిత ?

★★★

''చూడూ అనవసరంగా ఆ వ ంవాడికి తిండి ఖర్చు దండగ. ి ఏంటికి ఆఫీసుకి వెళ తావు. కాస్త ఎర్లీగా లేచి వంట చేసు ని వెళ్ళచ్చుగా! అదీగాక అమ్మా నాన్నా బయటికి వెళితే వాడు ఏం పట్టుకుని వెళ్ళినా తెలీదు. బజారుకెళ్ళి సామాను తెచ్చుకుంటాడు. ఎంత కమీషన్ కొడతాడో తెలీదు. గాజులచేతి వంట తింటే మగాడి ఆరోగ్యం చాలా బావుంటుందిట.''

ఆ రాత్రి శ్రీకాంత్ మాటలు విన్న కాత్యాయనికి ఆశ్చర్యం వేసింది. ఇన్నాళ్ళూ ఈ ఆలో నలు ఏమయిపోయాయి?

★★★

''డల్‌గా వున్నావేం? చాలారోజులయింది నీతో క్లోజ్‌గా మాట్లాడి కదూ! ఏం చేస్తాం వర్కు అలా వుంది. రాగానే టైర్డ్‌గా ఫీలవుతున్నాను. ఢిల్లీ వెళుతున్నాను. 15 రోజులవుతుంది రావడానికి. ఇల్లు జాగ్రత్త. ఏమో! మొదటి నుంచీ రిచ్ ఫామిలీలో వుంటే తెలిసేది ఎలా మెయింటెన్ చేయాలీ వగైరా. అయినా నువ్వు తెలివైనదానివి సర్దుకోగలవు. నా బట్టలు సర్దు. లాండ్రీకి పంపితే టైమ్‌కి వస్తాయో లేదో! ఉతికి ఆరేస్తే గంటలో ఆరతాయి. కాస్త యిస్త్రీ చెయ్యకూడదూ-? మన పని మనం చేసు కుంటే తప్పేమిటి? అయినా ఆ డ్రస్సులన్నీ వేసుకుంటే నీవు నా ప్రక్క నున్నట్లుగా వుంటుంది. వచ్చాక లెటజ్ గోటు సెలబ్రేట్ హనీమూన్ ఎనీవేర్'' తియ్యగా మాట్లాడ్డం-పనులు. ఇంతకంటే భార్యగా తనతో నాల్గు మాటలు ఆత్మీయంగా మాట్లాడలేడా?

★★★

''ఏవండీ! ఇవాళ ఎక్కడికైనా వెళదామా! చాలారోజులయింది మనం కలిసి బయటికి వెళ్ళి..పిక్చర్‌కో..గుడికో..అదేం అలా చూస్తు న్నారు. మీరు లేరు కదా! మొన్న అన్నయ్య వచ్చినప్పుడు కొన్నాడు ఈ చీర. ఎలా వుంది?''

''నా మొహంలా వుంది. నీవేం పెద్ద అందగత్తెవు కావు. అందులో ఈ చీర- అప్పలమ్మలా ఉన్నావు. అయినా నా ఫ్రెండ్సు వస్తున్నారు. క్లబ్‌కి వెళ్ళా లి.''

కాత్యాయని కళ్ళల్లో నీళ్లు.



తను సామాన్య కుటుంబం నుంచి రావడం నేర మయిందా?

★★★

రాను రానూ శ్రీకాంత్ మాటలూ, చేతలు కాత్యాయనికి పిచ్చెక్కించేలా అ...పోయాయి.

''ఆ పెన్ ముట్టుకోకు. అది అమెరికాది. అది నీలాంటి వాళ్ళకి సరిగ్గా ఉ...యోగించడం రాదు.''

భార్యాభర్తలిద్దరూ వేరు..వేరా?

★★★

''ఏమండీ! ఏమీ అనుకోరుగా-?''

''ఏమిటి?''

''ఎప్పుడూ నా జీతంలో నేను చీరలు కొ...టాను. ఈసారి మన మ్యారేజిడే... మీరు మీకిష్టమైన చీర సెలక్ట్ చేసి తీసుకురారూ!''

''చూడు. నీవు నన్ను ఎక్స్‌ప్లాయిట్ చెయ...డానికి ట్రై చేస్తున్నావు. ఇవాళ ...రతో మొదలైరేపు ప్రతిదానికీ పీక్కుతింటావు. తర్వాత నేను ...ప్ప పట్టుకోవాలి. నీ జీతంలో నీ... కొనుక్కుంటే డిగ్నిఫైడ్‌గా వుంటుంది. అయినా ఇప్పుడేం ...వొచ్చింది నీ చీరలకి?''

ఇతడు లోభా-? పిచ్చివాడా-? తన వ్యక్తి...ం మీద దెబ్బకొడుతూ మాట్లాడ...డేం? భార్యకొక వ్యక్తిత్వం వుందంటే దానికేనాడైనా విలు...చ్చాడా? ఇలాంటి విషయాల్లో ...ార్య డిగ్నిటీ గుర్తు వస్తుందా? వ్యక్తిత్వంగల భార్య భర్త చేసే ...వకతవక పనులూ, పాపాలు ఇ...న్నీ ఎందుకు సహించి, భరించాలి? అప్పుడు స్త్రీ వ్యక్తిత్వాని... గౌరవానికీ భంగం కలగడం లే...?

★★★

''ఇవాళ ఇర్రెసిస్టబుల్...ఎంతో అంద...ా వున్నావు..బయటికెళ్ళి ఓ ...ఫ్రెండ్‌ని కలవాలి..తొందరగా వస్తాను..ఉయ్ విల్ హావ్ ఏ ...ప్రోగ్రామ్..''

సాయంత్రం-తొందరగానే వచ్చేసాడు.

''నేను స్నానం చేసి వస్తాను. బ్రీఫ్‌కేస్‌లో ...టిల్ వుంది. గ్లాసూ, అదీ టేబు...పైన పెట్టు''

''ఇన్నాళ్ళూ బయటే తాగేవారు. ఇప్పుడు...ఇంట్లో కూడా తాగుతారా-?''

''ఇవాళ నిన్ను చూస్తే- యింకా యింకా తాగాలనుంది..అది తీసుకుంటేనే తెలుస్తుంది-మజా!''

.......

.......

''ఇవాళ నిన్ను చూస్తుంటే...అది సరే గానీ-ఇందాక నేను స్నానానికెళ్ళే ముందు నీ ఫ్రెండ్ ఎవరో వచ్చిందే! ఎవరావిడ? నీకంత అందమైన ఫ్రెండ్ వుందని ఎప్పుడూ చెప్పలేదేం..దాని మొగుడెంతో అదృష్టవంతుడు. ఆపిల్‌లా వుంది..సారీ! అందాన్ని అభినందించడం నా అలవాటు. కోరుకున్న వాళ్ళకి కోరుకున్నవన్నీ యివ్వడు..భగవంతుడు''

అభినందించానన్నాడు. చాలు- అనుభవం గురించి మాట్లాడలేదు...అనుకుంది.

★★★

రోజూ గదిలో రాత్రివేళ..ఓ బాటిల్ తాగడం..ఓ సామాన్య విషయం అయిపోయింది శ్రీకాంత్‌కి.

''ఇవాళ నిన్ను చూస్తుంటే షీలాని చూస్తున్నట్టుంది. ఛ..ఊహూ..కాదు..షి ఈజ్ సచ్ ఎ బ్యూటీఫుల్ గరల్ యిన్ బ్యూటిఫుల్ డ్రెస్..ఏం చేస్తాం..ఎలా వుందో? ఎన్నోసార్లు చెప్పాను. నీవు ఆ లెవల్లో వుండమని. పోనీ కొంచెం డ్రింక్ తీసుకుంటావా? ఏం కాదు. ఇదే ఫారిన్ కంట్రీస్‌లో అయితే- దే విల్ ఎంజాయ్ ఎ లాట్. నీకు చెప్పినా అర్థం కాదు. ఇలా తీసుకోపోనీ – లేకపోతే నీ అందం అనుభవించలేను..నీవూ ఎంజాయ్ చెయ్యలేవు.''

''ప్లీజ్-నాకొద్దు..మీరు ఆమెనెప్పుడూ మర్చిపోలేరా?''

''ఇడియట్..నిన్ను మర్చిపోకుండా..పది రోజులకోసారైనా ఎంజాయ్ చేస్తున్నానా? అంత అందాన్ని మర్చిపోతానా? నీకేం తెలుసు. ఓసారి ఆమెని చూడు తెలుస్తుంది. ఆ అందం..ఆ మాటలూ..తను ఊళ్ళో లేదు..ప్ప యిష్..టైమ్ వేస్ట్ చెయ్యకు'' సృష్టికార్యం జరిగిపోతోంది. కాత్యాయని కన్నీళ్ళు ప్రవహిస్తూనే వున్నాయి.

అతనేం గమనించడం లేదు..ఆ అవసరమూ లేదు.

ఒంటి గంట అవుతోంది.. మళ్ళీ---మళ్ళీ...

''నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని ఎన్నో అడుగుదాం అనుకుంటున్నాను.''

''చెప్పు.''

''నేను మీ జీవితంలోకి అడుగుపెట్టాక కూడా మీరు ఆమె దగ్గరికి ఎందుకు వెళుతున్నారు? నా వలన ఏం అసంతృప్తి కలుగుతోంది మీకు. అసలు నన్ను కోరి ఎందుకు చేసుకున్నారు?'' బొంగురు గొంతుతో అడిగింది కాత్యాయని.

''నీవు చదువుకున్నావు. ఉద్యోగం చేస్తావు. ఫామిలీ బర్డెన్ నాకు కాస్త తగ్గుతుంది. పూర్ ఫామిలీ నుంచి వచ్చావు గనుక ఇంటిని జాగ్రత్తగా దిద్దుకుంటావు. దటీజ్ వన్. కాస్త కాళ్ళు పట్టు''

''పోనీ..యింత సన్నిహితంగా అయ్యాక కూడా ఆమె దగ్గరికి వెళ్ళడం..''

''ఆమె అందమైంది. అదీ కాక బిజినెస్..ఆమె తన దగ్గరున్నది అమ్ముతున్నది. నేను కొంటున్నాను..మంచి పిక్చర్ అంటే బ్లాక్‌లోనైనా హైరేటులో టికెట్ కొంటాం..అదీ అంతే''

## ట్యాక్సీ సెక్స్



మీరు చాలా బిజీగా వుండే బిజినెస్ మ్యాన్. ఏమాత్రం తీరిక లేకుండా ప్రయాణాలు చేస్తుంటారు. ప్రయాణంలోనే ఖుషీ చేసుకోవాలనుకుంటున్నారా? సెక్స్‌లో వెరైటీ కావాలా? వియన్నా దేశంలో ఇవి కొన్ని ప్రకటనలు. మీరు గంటకు రెండు వందల యాభై అమెరికన్ డాలర్లు చెల్లిస్తే మీకోసం ఓ కాడిలాక్ కారు సిద్ధంగా వుంటుంది. అందులో డ్రింక్స్ బ్లూ ఫిల్ములు, కండోములు చివరగా ఓ అమ్మాయి రెడీగా వుంటుంది.

వియన్నా, అమెరికా దేశాల్లో ఈ విధమైన టాక్సీ సెక్స్ సర్వసాధారణం. ప్రయాణీకునికి ఖుషీ చేయించటానికి పందొమ్మిదేళ్ళ నుంచి నలభై ఏళ్ళ దాకా అమ్మాయిలు వుంటారు. వెబ్‌సైట్‌లో అమ్మాయిల ఫోటోలు చూసి సెలక్ట్ చేసుకోవచ్చు. హోమో సెక్సువల్స్ కోసం అబ్బాయిలు కూడా దొరుకు...రు. టాక్సీ ప్రయాణం చేస్తుండగా అమ్మాయిలు స్వర్గం చూపిస్తా...రు. ఇక్కడో కండిషన్ ఏమిటంటే కండోమ్స్ లేకుండా సెక్స్ చేయకూ...డదు.

ఇరవై ఆరు అడుగుల పొడుగు వుండే లిమోసిన్ కారులో డ్రైవర్‌కు మిగతా సీట్లకు మధ్య అద్దంలాంటి, పార్టిషన్ వుంటుంది. కాబట్టి డ్రైవర్ బుద్ధిగా డ్రైవ్ చేయటం మినహాయించి వెనుక ఏం జరుగుతుందీ తెల్సుకోలేడు. కార్‌కు వుండే ఎనిమిది అద్దాలకూ నల్లటి కర్టెన్స్ వుంటాయి. బైట శబ్దాలు వినబడకుండా కారు పూర్తిగా సౌండ్‌ప్రూఫ్. కారులో ఒకేసారి ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు కావాలంటే అమ్మాయికి రెండు వందల అమెరికన్ డాలర్లు చొప్పున ఎక్స్‌ట్రాగా చెల్లించాలి. డ్రింక్స్, బ్లూఫిలిమ్స్, అమ్మాయిలతో జర్నీ ఎంజాయ్ చేసేందుకు ముందుగా ఫోన్ ద్వారా కానీ లేకపోతే ఇంటర్నెట్ ద్వారా బుక్ చేసుకోవాలి. ఫినిషింగ్ టచ్ ఏమిటంటే వియన్నా పోలీసులు ఈ విధమైన టాక్సీ సెక్స్‌ను కేవలం బిజినెస్ క్రింద భావిస్తూ లైట్‌గా తీసుకుంటారు కానీ కేసులు బుక్ చేయరు. అదీ విచిత్రం.

-ఆదెళ్ళ

